## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

• డిఎంహెచ్ఓ మురళీధర్



2వ పేజీలో..

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 18, ఆగస్ట్ 2024 పేజీలు: 04

# వనపర్తిలో నిలిచిన వైద్య సేవలు

### వైద్యుల భద్రతకు చట్టం తేవాలి

- ఆడపిల్ల అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్రం..
- ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళీధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం వనపర్తిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోయాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, నర్సులతో పాటు ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సంఘీభావం ప్రకటించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఆడపిల్ల అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని గాంధీజీ చెప్పారని, జాతీయ దినోత్సవానికి వారం రోజుల ముందుగానే ఇలాంటి మిగతా 2లో..




## కాచి చల్లార్చి వడపోసిన నీటినే తాగాలి

- ఎక్కడపడితే అక్కడ నీరు తాగితే రోగాలను కొని తెచ్చుకోవడమే
- సర్వ వ్యాధులను నయం చేసే అద్భుతాలు మన ఇంటి వద్ద ఉండే అల్లం సొంటిలోనే దాగున్నాయి..
- అతి వ్యాయామం అనర్థాలకు హేతువే..
- డాక్టర్ పి.కిరణ్ కుమార్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ తొర్రూర్..

2లో..



## సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ..

- తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 17:

పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ శనివారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మిగతా 2లో..








# వనపర్తిలో నిలిచిన వైద్య సేవలు

(మొదటిపేజీ తరువాయి..)

దుర్ఘటన జరగడం బాపూజీ ఆశయానికి విఘాతం కలిగిస్తోందన్నారు. చైనా లాంటి దేశంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే రోజులు రావాలంటే చట్టాల సవరణ అనివార్యమని వివరించారు. దేశవ్యాప్తంగా వైద్యుల భద్రతకు చట్టం కావాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పోరాటాలు చేసినా ఏ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కొన్నిసార్లు చట్టరూపుకు అడుగులు వేసి వెనక్కి తగ్గారని అసహనం వ్యక్తం చేశారు. వైద్యుల భద్రతకు చట్టం లేకపోవడంతో వైద్యులపై దాడులు జరిగితే ఏమవుతుందనే ధోరణి సమాజంలో ప్రబలుతోందని చెప్పారు. వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు ఉందన్నారు. ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం పాటుపడే వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చట్ట రక్షణనే ఏకైక మార్గమని పేర్కొన్నారు. కలకత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విరామం లేకుండా 36 గంటల పాటు శ్రమించిన వైద్యురాలిపై సామూహిక హత్యాచారం జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు. వైద్య వృత్తిని కాపాడుకుంటేనే ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తుందని ఇందుకు ముందుగా వైద్యుల రక్షణకు క్షేత్రస్థాయి నుండి చర్యలు ఉండాలన్నారు. వైద్యులు ధర్నా చేస్తేనే స్పందించే పోలీసు వ్యవస్థ కాకుండా వైద్యులకు రక్షణ కల్పించే వ్యవస్థలా చట్టాన్ని రూపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ప్రభాత్, ఉపాధ్యక్షులు డాక్టర్ జి. హరికృష్ణ, సెక్రటరీ సంతోష్ యాదవ్, జూనియర్ మహిళా వైద్యుల సంఘం అధ్యక్షురాలు మనీషా రెడ్డి, వైద్యులు సక్రు నాయక్, నవీన్ కుమార్ రెడ్డి, కిరీటి, సునీత, శారద, ప్రత్యూష, మౌనిక, మోహన, రష్మీ, లక్ష్మీ కుమారి, రమేష్ బాబు, భగవంతు, ఇలియాస్, పిజే బాబు, శరత్ చంద్ర, ఇంద్రనీల్, విశ్వేశ్వర్ రెడ్డి, వెంకటకృష్ణ, సిద్ధార్థ, నగేష్, సురేష్, రవిచంద్ర, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాచి చల్లార్చి వడపోసిన నీటినే తాగాలి

- ఎక్కడపడితే అక్కడ నీరు తాగితే రోగాలను కొని తెచ్చుకోవడమే
- సర్వ వ్యాధులను నయం చేసే అద్భుతాలు మన ఇంటి వద్ద ఉండే అల్లం సొంటి తదితర వాటి లోనే దాగున్నాయి..
- ఉదయం లేవగానే కొద్దిసేపు వేచి ఉన్న తర్వాతనే కాలకృత్యాలకు ఉపకరించాలి..
- అతివ్యాయామం అనర్థాలకు హేతువే
- కాస్త లేట్ అయిన ఇంగ్లీష్ మందులకంటే ఆయుర్వేదిక్ మందుల ఉపయోగంతోనే సైడ్ ఎఫెక్ట్ లేకుండా రోగాలు నయం అవుతాయి..
- డాక్టర్ కిరణ్ కుమార్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ తొర్రూర్



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 17:

లయన్స్ క్లబ్ తొర్రూరు వారి సహకారంతో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గల లయన్స్ భవనం నందు 60 సంవత్సరాల పైబడిన వయోవృద్ధులకు శనివారం వయవృద్ధుల వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి కిరణ్ కుమార్, మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ శిభిరం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా హాజరైన 106 మంది వయో వృద్ధులకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి అందుకు తగిన ఆయుర్వేదిక్ మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇంగ్లీష్ మందులు వాడటం కంటే కాస్త లేట్ అయిన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా వ్యాధులను నయం చేసే అద్భుత శక్తులు ఆయుర్వేదిక్ మందులలోనే దాగి ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లార్చి వడపోసిన నీటిని విరివిగా వాడితే రోగాల బారిన పడకుండా ఆరోగ్య వంతంగా జీవిస్తామని తెలిపారు. అంతేకాకుండా అక్కడికి వచ్చిన వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తరం వారు ఉన్నంత ఆరోగ్యం నేటి తరంలో లేదని బీపీ షుగర్ తదితర రోగాలు వస్తున్నాయన్నారు. అంతేకాకుండా కృత్రిమ ఆహారాన్నిమీరు తీసుకుంటే నేటితరం వారు ప్రతి ఆహారపు పంటలో క్రిమి సంహారక మందులు ఉపయోగించడం వల్ల నేటితరం వారికి తక్కువ వయసులో ఎక్కువ రోగాల బారిన పడి బీపీ షుగర్, కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులు, మూత్ర సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇంగ్లీష్ మందులు మితిమీరి వాడినా కూడా నయం కాక నేటి తరం అవస్థల పాలవుతుందన్నారు. వీటన్నింటికీ పరిష్కారం కాస్త లేట్ అయిన ఆయుర్వేదిక్ మందులు వాడడంతోనే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ఆరోగ్యవంతంగా జీవిస్తామని ఈ శిభీరానికి వచ్చిన వయోవృద్ధులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రవికుమార్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రవణ్ కుమార్, ఫార్మసిస్టులు కిషన్ రమేష్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ బాలాజీ సిబ్బంది ఐలయ్య సేవలందించగా ఈ శిబిరం విజయవంతం అయిందని వారు తెలిపారు. లయన్స్ ప్రతినిధులు, ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ను సన్మానించారు, అంతేకాకుండా లయన్స్ ప్రెసెంట్ ప్రతినిధులు ఆయుర్వేదిక్ డాక్టర్లు మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ దీనుగా సురేందర్ రెడ్డిలను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి, కోశాధికారులు రమేష్, శంకర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజలింగం, నరేష్, ముడుపు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

## - డిఎంహెచ్ఓ మురళీధర్

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 17:

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని డిఎం హెచ్వో డాక్టర్ గుండాల మురళీధర్ తెలిపారు. సీజనల్ వ్యాధులపై శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజుతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు. ప్రతీ రోజు సీజనల్ వ్యాధులకు సంబంధించి ఓపి, ఐపీ ఎంతమంది తనకు నివేదికలు పంపాలని డీఎం హెచ్ఓ ఆదేశించారు.మందులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున అప్రమత్తంగా ఉండి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలు సైతం ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ఎవరికి వారు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించాయి.దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు, మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ..

(మొదటిపేజీ తరువాయి..)

సూచించారు. ప్రిన్సిపల్ రత్నమాలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషర్ మాట్లాడుతూ ప్రతి స్కూల్లో దోమల నివారణకు తీ మోఫాస్ స్ప్రే చేయడం జరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రిన్సిపాల్ రత్నమాల వాష్ రూమ్ నుండి వాటర్ స్టాగ్నెట్ అవ్వడం వల్ల వాటర్ బయటికి పోవడం లేదని కమిషనర్ గారికి చెప్పగా అక్కడున్న వార్డ్ ఆఫీసర్ కి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్ రాము. సుధాకర్. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. మహేందర్. ఏసిటీ సృజన తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి మహోత్సవం

## – అందరు ఆహ్వానితులే

మిర్యాలగూడ /ఆగస్టు 17 (నేటి ఫోకస్ న్యూస్)

సమ సమాజ స్థాపనే లక్ష్యంగా బహుజన ఉద్యమాల పోరాట యోధుడు బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆత్మబంధువు, తొలి బహుజన రాజ్య స్థాపన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి మహోత్సవం సందర్భంగా పెద్ది శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ధూళి మిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18వ తారీకు 1650నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించారు. గౌడ చరిత్రలో ముఖ్యమైన



స్థానం ఉన్న వ్యక్తి ధూల్మిట్ట వీరగల్లు శాసనంలో ఇలా వుంది “బండిపోత గౌడ షాపూర్ ఖిలా పులి గౌడ యేబది రొడ్డి షబ్బారాయుడ, పొదరు పాపన్న గౌడ్”. ఆదివారం ఉదయం గం 9.00లకు మిర్యాలగూడ బస్ స్టాండ్ ముందు పాపన్న విగ్రహం వద్దవారి యొక్క 374వ జయంతి మహోత్సవం జరుగుతుంది. అందరు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి పాపన్న పోరాట స్పూర్తిని, త్యాగ నిరతిని ఆకళింపు చేసుకుని పాపన్న కు జేజేల తో జోహార్లు అర్పించి మీ యొక్క అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి శ్రీశ్రీ సర్దార్ పాపన్న జయంతి మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మా యొక్క విజ్ఞప్తి అని కోరారు.



# బంగ్లాదేశ్ లో హిందూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసన

### – ఖబర్దార్ హిందూ ద్రోహుల్లారా

### – అచ్చంపేట పట్టణంలో భారీ ర్యాలీ నిరసన

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూటీ ఫోకస్ న్యూస్ చారగొండ వెంకటేష్, ఆగస్టు 17:



బంగ్లాదేశ్లో హిందూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా శనివారం అచ్చంపేట పట్టణంలోని హిందూ కుల బంధువుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌరస్తా కూడలిలో ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. హిందూ సంఘాల నాయకులు బంగ్లాదేశ్ కు భారత ప్రభుత్వం సహాయ సహకారాలు నిలిపివేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్లో భారతీయులు కోటి 30 లక్షల మంది ఉన్నారన్నారు. సిఏఏ చట్టం ద్వారా భారతదేశానికి హిందువులను తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. మన భారతదేశంలో దొంగచాటుగా, అక్రమంగా గుర్తింపు లేకుండా ఐదు కోట్ల మంది ముస్లింలు ఉన్నారు అన్నారు. తక్షణమే ప్రభుత్వం గుర్తించి వారిని బంగ్లాదేశ్ కు పంపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్లో హిందూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, ధర్నాలలో పాల్గొన్న హిందూ సంఘాల నాయకులను ఖండిస్తున్నారన్నారు. మానవత్వాన్ని మరిచి బంగ్లాదేశ్లో హిందువుల పై దాడులు చేస్తున్న వాళ్లను బంగ్లాదేశ్ వాళ్లు తాత్కాలిక గుర్తించి కఠిన%శీ%గా శిక్షించాలన్నారు. హిందువులపై జరుగుతున్న దారులను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నేరాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించేలా ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని శిక్షించాలని కోరారు. గాజా, పాలస్తీనా, ఉగ్రవాదులకు మద్దతు తెలిపే సెక్యులర్ బాధ్యులు బంగ్లాదేశ్ హిందువులపై జరిగే దాడుల గురించి మాట్లాడ%శీ% లేదని అలాంటి వాళ్లకు హిందువులు ఓట్లు వేయవద్దన్నారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మతోన్మాద ముఖ దాడులకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టడంతో అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న హిందూ బంధువులు వందలాదిగా కార్యక్రమంలో హాజరై న్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శ్రీ గణేష్



### 5 కోట్ల 49 లక్షల రూపాయల డెవలప్మెంట్ ఫండ్స్ మంజూరు చేయించినందుకు అభినందనలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్ శాంసన్ రాజు అన్నారు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 17:

కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రభుత్వం 5 కోట్ల 49 లక్షల రూపాయల ప్రత్యేక గ్రాంట్ విడుదల చేసినందుకు, నిధుల విడుదలకు విశేషంగా కృషిచేసిన, ఎమ్మెల్యే గణేష్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని, కంటోన్మెంట్ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్ శాంసన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చము అందజేసి, స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాంసన్ రాజు మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ లేనివిధంగా కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు, కంటోన్మెంట్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు, ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగితున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగురి, సంద్రపార్టీ నాగరాజు, మురళి, అశ్రఫ్, మంగలి నగేష్, రమేష్, గౌస్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గుంతలను పూడిపించిన హెూంగార్డ్ కృష్ణ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఆగస్టు :17

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తూ జాతీయారహదారిపై భారీ వర్షాల కారణంగా అధిక గుంతలు కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగడం వలన, ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు కృష్ణ 454, రెడీమిక్స్ వాహనం వెళ్తుండగా ఆ వాహన యాజమాన్యంతో మాట్లాడి గుంతలను పూడిపించారు. జాతీయ రహదారి పైన గుంతలు




పూడ్పించడంతో వాహనదారులు, ప్రయాణికులు హెూంగార్డ్ కృష్ణను అభినందనలు తెలియజేశారు.



# డి-37 కాలువ మరమ్మత్తులను ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ / మాడ్గులపల్లి / ఆగష్టు 17 :

మాడ్గులపల్లి మండలంలోని ధర్మపురం, గోపాలపురం, కనేకల్లు గ్రామాలకు నీరందించే డి-37, కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారంవారం నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందిఇస్తుందన్నారు. అంతేకాకుండా దేశంలో మరెక్కడ లేని విధంగా రెండు లక్షల రూపాయల రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేసి చూపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మాడ్గులపల్లి మండలం ధర్మపురం, గోపాలపురం, కనేకల్లు, తదితర గ్రామాల చెరువులను నింపేందుకు డి-37 కాలువ లో చెట్లను తొలగించే కార్యక్రమం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు గనిపల్లి మోహన్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు పుల్లెంల నరసింహ, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి లచ్చయ్య, చింత రెడ్డి సైదిరెడ్డి, చింత రెడ్డి భాస్కర్ రెడ్డి, దాసిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొత్త దశరథ, మల్లె లింగారెడ్డి, కొండేటి శంకర్, అంజయ్య స్వామి, రైతులు కాంగ్రెసు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలుసుకునే మొలకల పండగ





**– తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజన పెద్దలు...**

**– గిరిజనుల కుల దైవానికి ప్రత్యేక పూజలు...**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటీ ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 17:**

అచ్చంపేట పట్టణంలోని తీజ్ ఉత్సవాలను గిరిజన పెద్దలు పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొని తమ కులదైవం అయిన శీత్ల దుర్గాభవాని అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి తధానంతరం మొలకల పండుగ ఉత్సవాల్లో అంబరాన్ని అంటే సంబరాలుగా నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలు నిర్వహించుకోవడం పట్ల మాకెంతో శుభం కలుగుతుందని చెప్పుకొస్తున్నారు. ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరితోపాటు గుడ్డు గోదా సమృద్ధిగా ఆ దేవుడి ఆశీస్సులతో ఉంటున్నామని గిరిజన పెద్దలు అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఈ తీసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్, ప్రధాన కార్యదర్శి దగ్నానాయక్, పూజారి మంగ్య నాయక్, తీజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ బిచ్య నాయక్, కో కన్వీనర్ మంత్రియ నాయక్, నాగ నాయక్, వార్డెన్ మూడవ రాములు నాయక్, భరత్ నాయక్, రాజగోపాల్ నాయక్, మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, నాగ రాజు నాయక్ డిప్యూటీ తాసిల్దార్ రమేష్ నాయక్ గిరిజన పెద్దలు, గిరిజన ఉద్యోగ స్తులు, బంజారా రాజకీయ నాయకులు,యువకులు, మహిళలు ఉన్నారు.



## అధిక వడ్డీల పేరుతో ప్రజలను వ్యాపారస్తులు మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**– జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 17:**

ప్రజలను వడ్డీల పేరుతో లైసెన్స్ లేని వ్యాపారస్తులు మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి సంపాదించుకున్న నగదులను వడ్డీ వ్యాపారస్తులు చేతిలో పెట్టి మోసపోవద్దని శనివారం ప్రజలకు సూచించడం జరిగింది. జిల్లాలోని ఎక్కడైనా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా ఫైనాన్స్, వడ్డీ వ్యాపారం, లక్కీ డ్రా స్కీమ్స్ నిర్వహిస్తే చట్టపరంగా ఎంతటి వారైనా కఠినంగా శిక్షించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.




## అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**దాడిని ఖండిస్తూ వి.ఆర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ర్యాలీ**

**వి.ఆర్ ఆసుపత్రి ఎం.డి.నంద కిషోర్ డిమాండ్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్**

కోల్ కతాలో వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ నంద కిషోర్ డిమాండ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యురాలిపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం వి.ఆర్ ఆసుపత్రి వద్ద నిరసనతో పాటు బోయిన్ పల్లి లోని పలు ప్రాంతాలలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో తరచుగా వైద్య సిబ్బందిపై దాడులు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలు రకాల ప్లకార్డులను ప్రదర్శించారు. ర్యాలీలో ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్, నరేష్, ప్రదీప్ తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే మాణిక్ రావు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (పట్లోళ్ల రంజిత్) ఆగస్టు 17**

వర్షాల కారణంగా జహీరాబాద్ పట్టణంలోని ఇంద్రప్రస్థ కాలనీవాసులు ఎదుర్కుంటున్న సమస్యలను గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మున్సిపల్ అధికారులను పిల్పించి ,ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అధికారులను ఆదేశించారు, కాలనీ వాసూలు ఎదుర్కుంటున్న సమస్యలను స్వయంగా అధికారులకు వివరించారు తక్షణమే సమస్యల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు ఆత్మ చైర్మన్ పెంటా రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు 24 మేకలు మృతి





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 17:**

అమ్రాబాద్ మండలం పీకే తిరుమలాపూర్ గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి 24 మేకలు మృతి చెందడం జరిగిందని బాధితులు నల్ల శ్రీశైలం తెలిపారు. ఒకేసారి 24 మేకలు పిడుగుపాటుకు చనిపోయిన విషయం తెలుసుకుని విదేశాల్లో ఉన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్పందించి... సంబంధిత ఉన్నతాధికారులతో బాధితులకి న్యాయం చేసే విధంగా చూడాలని ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాను సారంగా బాధితులకి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు భూపాల్ రెడ్డి, అంతటి మల్లేష్, సర్దార్, గ్రామ కాంగ్రెస్ నాయకులు లింగం, చెన్నకేశవులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతనిధి (సదాశిపేట టౌన్) ఆగస్ట్ :17**

సదాశివపేట పట్టణంలో శనివారం నాడు డాక్టర్ రాజేష్ ఏర్పాటు చేసిన ఆర్యవైద్యశాలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కేరళ ఆయుర్వేదం అన్ని రోగాలకు సర్వరోగ నివారిణీ గా పనిచేస్తుంది అన్నారు. ఆయుర్వేదం అన్నింటిలో కేరళ ఆయుర్వేదం ద్వారా జబ్బులు తొందరగా నయమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, నాయకులు సాతాని శ్రీశైలం, వీరేశం, విజయ్, కలీం, కంబాలపల్లి అంజన్న, రత్నాకర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 17:**

శనివారం భారీ వర్షం పడటంతో కోయ్యల చిన్న లింగయ్య 45 అనే వ్యక్తి పిడుగు పడి మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందిస్తూ మృతుడు చిన్న లింగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆదుకుంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బడి "అగ్రి షో" ను ప్రారంభించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ / ఆగష్టు 17 (నేటి ఫోకస్ న్యూస్)**



నల్లగొండ పట్టణంలోని నా గార్జున కాలేజీలో "రైతు బడి" అగ్రి షో ను ప్రారంభించిన తెలంగాణ శాసనమండలి చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి, మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పాశం రాం రెడ్డి పాల్గొన్నారు .







# సదాశివపేట బంద్ విజయవంతం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతనిధి (సదాశివపేట టౌన్) ఆగస్ట్ : 17**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో విశ్వహిందూ పరిషత్ సదాశివపేట శాఖ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా బంగ్లాదేశ్లో జరుగుతున్న మరణ హోమాన్ని ఖండిస్తూ బంగ్లాదేశ్ హిందూ మహిళలని కాపాడాలని భారీ ఎత్తున సదాశివపేట పట్టణాన్ని బంద్ నిర్వహించి నిరసన ర్యాలీని హిందూ సంఘాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకులతోపాటు మైనార్టీ కౌన్సిలర్లు కూడా పాల్గొని బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్దతుగా నినాదాలు చేసి బంగ్లాదేశ్ హిందువులను కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి నాయకులు మాట్లాడుతూ మతపరమైన దాడులు ఆ దేశానికి మంచిది కాదు ఇలాంటి దాడులు ఆపకపోతే కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్ పై ఐక్యరాజ్యసమితిలో మరియు ఇతర దేశాలతో ఆదేశం యొక్క దూకుడికి అడ్డుకట్ట వేసి బంగ్లాదేశ్ హిందూ మహిళలను కాపాడడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి దాడులను ఏ రాజకీయ పార్టీ కూడా సమర్థించదు కాబట్టి భారతీయులందరం బంగ్లాదేశ్ హిందువులకు తోడుగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిరం నుండి శ్రీ రామ కళామందిరం మీదుగా గాంధీ చౌక్ నుండి సదాశివపేట బస్టాండ్ వరకు చేరుకొని జాతీయ రహదారిపై తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి బంగ్లాదేశ్ దాడులను అరికట్టకపోతే తీవ్రమైన పరిణామం ఎదుర్కోవాలని బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సదాశివపేట ప్రజా ప్రతినిధులు హెచ్చరించి వినతి పత్రాన్ని తహసిల్దార్ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ కాషాయ జెండాలు ధరించి జాతీయ జెండాలు కూడా చేత భూమి భారతీయుల యొక్క సమైక్యతను చాటి హిందువులకు మద్దతుగా చాలామంది మైనార్టీ సోదరులు ఈరోజు వారి వ్యాపార సంస్థలను మూసుకోవడం సదాశివపేట ప్రజల్లో ఉన్నటువంటి ఐక్యతను చాటడం జరిగింది ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ప్రజా ప్రతినిధులకు మహిళలకు చిన్నారులకు సోషల్ మీడియా ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి సహకరించినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

### ప్రాణాలు కాపాడాల్సిన వైద్యురాలి

## చేతికే కన్నం వేయడం కరెక్టేనా

**(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :17**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ప్రైవేట్ వైద్యుల నిరసన కోల్కత్తాలో అర్జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిగా పనిచేస్తున్న మహిళలపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, శనివారం నారాయణఖేడ్ పట్టణంలో స్థానిక వైద్యుల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు మాట్లాడుతూ ప్రాణం నిలబెట్టాల్సిన వైద్యుల చేతికి కన్నం వేయడం ఎంతవరకు సమంజసనీయం అని అన్నారు. ఒక ఘటన మరువకముందే మరో ఘటన వెలికి రావడం బాధాకరం అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు వైద్యులు చంద్రశేఖర్ గౌడ్, సంజు మిఠారె, రాజ్ భూషణ్, ప్రమోద్ పాటిల్, నారాయణ, మరియు ఆర్ఎంపి వైద్యులు వైద్యుడు శ్రీనివాస్, వైద్యులు నర్సాపూర్ శంకర్, జాన్ వెస్లీ, చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిల జోలీకెళ్తే కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త:ఎస్సై వెంకట్ రెడ్డి

- **ఎవరైనా మైనర్ అమ్మాయిల జోలికెళ్ళినా, ఎక్కడికైనా తీసుకెళ్లినా, వారికీ సహకరించినా జైలుకే జాగ్రత్త**

**(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ 17:** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈ మధ్య యువత చిన్న పెద్ద తేడా లేకుండా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళడం, వారికీ మాయ మాటలు చెప్పి వెంట పడటం, అమ్మాయిలను తీసుకెళ్లడం చేస్తున్నారు. ఎవరైనా మైనర్ అమ్మాయి జోలికి వెళ్ళినా, ఎక్కడికైనా అమ్మాయిలను తీసుకెళ్లినా, తీసుకెళ్లేందకు ఎవరైనా సహకరించినా ఫోక్సో చట్టం 20 సంవత్సరాలు జైల్లో ఉండాల్సి వస్తుందని అన్నారు. యువత అమ్మాయిల జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే తల్లి దండ్రులు మైనర్ పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలన్నారు. తమ పిల్లలు ఎమ్ చేస్తున్నారు, ఫోన్స్ విషయంలో గానీ, ఛాటింగ్ విషయంలో గానీ అబ్జర్వ్ చేస్తూ ఉండాలి. లేకుంటే చెడు వ్యసనాలకు బానిసఐ పక్క దారి పట్టి భవిష్యత్తును నాశనం చేసుకుంటారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, యువత కూడా జాగ్రత్త ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.







## వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–ఆగస్టు 17:** పశ్చిమ బెంగాల్ లో వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. పశ్చిమ బెంగాల్లో వైద్యు రాలి హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ప్రైవేట్ వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది శనివారం డివిజన్ కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ఏరియా ఆసుపత్రి వైద్యులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ .. రక్షణ లేకుండా వైద్య సేవలు అందించాలంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు. వైద్యులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరారు. రోగి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శ్రమిస్తారని, ఎవరూ కావాలని నిర్లక్ష్యం చేయరని చెప్పారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తప్పును వైద్యులపై నెట్టడం, దాడులు చేయడం సరికాదన్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతాలోని ఆర్ జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ జ్వలిత , మీరాజ్, రమేష్ శంకర్, నందన, చైతన్య, ప్రవీణ్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్వో ను సత్కరించిన ఫార్మసిస్ట్ మహేష్

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 17:** జిల్లా వైద్యాధికారిగా నియమితులైన డాక్టర్ గుండాల మురళీధర్ ను శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ శాలువాతో సత్కరించారు. అంకిత భావంగల అధికారి జిల్లా వైద్యాధికారిగా నియమితులవడం ఆహ్వానించదగిందని,జిల్లా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో డాక్టర్ మురళీధర్ కృషి చేస్తారని ఫార్మసిస్ట్ మహేశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తొర్రూరు ప్రాంతానికి చెందిన మురళీధర్ వైద్య శాఖలో అంచలంచలుగా ఎదిగి ఉన్నత స్థానాన్ని చేరుకోవడం గర్వించదగిందన్నారు. ఫార్మసిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు డీఎంహెచ్వో కృషి చేయాలని కోరారు. జిల్లాలో ఆరోగ్య శాఖను పటిష్టం చేసేందుకు ఉత్తమ అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

